# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,25 జూన్ 2024




# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని సిఐ ఆర్.జె.సతీష్ బాబు పిలుపునిచ్చారు.కాకినాడ జిల్లా, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఎస్.సతీష్ కుమార్ మరియు కాకినాడ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, జిల్లా అధికారి కె.శ్రీలక్ష్మి ఆదేశముల మేరకు సోమవారం కాకినాడ సౌత్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ అధ్వర్యంలో కాకినాడ అర్బన్ మండలం గాంధీనగర్‌లో గల మహాత్మాగాంధీ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల గల విద్యార్థిని విద్యార్ధులకు ముఖ్యంగా 9వ, 10వ విద్యార్థిని విద్యార్ధులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్ధాలు గురించి, మాదకద్రవ్యాలతో పట్టుబడితే చట్టరీత్యా తీసుకొనే కఠిన చర్యలు గురించి అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేసి వారికి సిఐ ఆర్.జె.సతీష్ బాబు, ఉపాధ్యాయుల ఉపన్యాసాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాల గురించి ఎటువంటి సమాచారం తెలిసిన సదరు విషయాన్ని స్థానిక పోలీసులకు గానీ సెబ్ అధికారులకుగానీ తెలియచేయవలసినదిగావారియొక్క వివరాలుగోప్యంగాఉంచడంజరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమములో మహాత్మాగాంధీ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ ఎన్.ఎస్.ఎస్.ఎస్. వెంకటేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు, సౌత్ సిబ్ సిఐ ఆర్.జె. సతీష్‌బాబు, సెబ్ ఎస్సై ఐ.ఎస్.ఎస్. బాలాజీ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాను పురోగామిగా నిలిపేందుకు

# అందరి సమిష్టి భాగస్వామ్యంతో కృషి

**- జిల్లా నూతన కలెక్టర్ సగిలి షణ్మోహన్**





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అన్ని రంగాలలో జిల్లాను పురోగామిగా నిలిపేందుకు అందరి సమిష్టి భాగస్వామ్యంతో కృషి చేస్తానని కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ సగిలి షణ్మోహన్ తెలియజేశారు .కాకినాడ జిల్లా కలెక్టర్‌గా నియమితులైన సగిలి షణ్మోహన్ సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని తమఛాంబర్‌లో పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా హాజరైన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ పుష్కలమైన వనరులతో ప్రగతిశీల జిల్లాగా కాకినాడ జిల్లాకు రాష్ట్రంలో మంచి గుర్తింపు ఉందని, జిల్లా విశిష్టతల గురించి తనకు ముందు పనిచేసిన జిల్లా కలెక్టర్ల ద్వారా తెలుసుకున్నానని అన్నారు.

ఘనమైన చారిత్రక నేపథ్యం కలిగిన కాకినాడ జిల్లా స్వరూపం, స్థితిగతులపై సమగ్రఅవగాహన సత్వరం అవగాహన పెంపొందించుకుని సత్వరాభివృద్ధికి సమగ్ర కార్యాచరణ చేపడతామని ఆయనతెలిపారు.రాష్ట్ర ప్రభుత్వఅభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల లబ్దిఅర్హులైన వారందరికీ అందిస్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు.జిల్లాను ప్రగతి పథంలో ముందుకు నడిపించేం దుకు ప్రజలందరి సహకారాన్ని, భాగస్వామ్యాన్ని ఆయన ఈ సందర్భంగా కోరారు. అనంతరం కలెక్టరేట్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివిధ శాఖల అధికారులను కలిసి వారి పరిచయం, వారివారి శాఖల ద్వారా అమలౌతున్న కార్యక్రమ వివరాలను తెలుసుకున్నారు. జనరంజకమైన సమర్ధ పాలన, సేవలు సజావుగా ప్రజలకు అందించేందకు అధికారులు అందరూ సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని కోరారు. సంక్లిష్టమైన, వివాదస్పదమైన ఎటువంటి అంశాలు ఎదురైనా తప్పని సరిగా ముందు తనకు తెలియజేయాలని, తగు పరిష్కారంతో వారికి అండగా నిలుస్తాని, వత్తిడులు, ప్రలోభాలకు లోనై తప్పుచేస్తే ఉపేక్షించనని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు సేవలు అందించేందుకు ఎల్లవేళలా సంసిద్ధంగా అందుబాటులో ఉండాలని, ప్రధాన కార్యస్థానం విడిచి వెళ్లేపుడు తప్పని సరిగా తనకు తెలియజేయాలన్నారు. తదుపరి ఆయన వివేకానంద సమావేశ హాలులో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా పిర్యాధుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజల నుండి వివిధ సమస్యలకు పరిష్కారం కోరుతూ సమర్పించిన అర్జీలను స్వీకరించారు. అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ, వాటిపై సమగ్రమైన సత్వర పరిష్కారాలను ప్రజలకు అదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా రెవెన్యూ అధికారి డా. కె.తిప్పేనాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**కాకినాడ జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులైన సగిలి షణ్మోహన్ సోమవారం తొలుత స్థానిక బాలా త్రిపురసుందరీ దేవాలయాన్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయం ఈవో విజయ భాస్కర రెడ్డి,ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికారు.పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు.**







## కాకినాడ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన షణ్మోహన్



**కాకినాడ,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశాలు, జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు సక్రమమైన పరిపాలన అందిస్తానని కాకినాడ నూతన కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాల యంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఎంతో ప్రసిద్ధి చెందిన కాకినాడలో కలెక్టర్‌గాచేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు.

## ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

**- ఇన్ ఛార్జ్ కమిషనర్ పి.సత్యకుమారి**

**- కార్పొరేషన్‌లో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదుకు సత్వర పరిష్కారాన్ని అందిస్తామని కాకినాడ నగరపాలక సంస్థ ఇన్ ఛార్జ్ కమిషనర్, ఎస్‌ఈ పి.సత్యకుమారి చెప్పారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 9:30 నుంచి 10:30 వరకు ఫోన్ ద్వారా వచ్చిన వినతులను ఇన్చార్జి కమిషనర్ సత్యకుమారి స్వీకరించారు. డంపింగ్ యార్డ్, పారిశుధ్యం, వీధి దీపాల సమస్య వంటి దాదాపు 26 సమస్యలను ప్రజలు ఫోన్ ద్వారా వివరించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాల్సిందిగా ఇన్చార్జి కమిషనర్ సత్య కుమారి ఆయా విభాగాతిపతులను ఆదేశించారు.

అనంతరం పదిన్నర నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఇంజనీరింగ్ విభాగం నుంచి మూడు టౌన్ ప్లానింగ్, రెవిన్యూ సమస్యలపై ఒక్కొక్కరు, యూపీఏ విభాగానికి సంబంధించి ఒకరు... మొత్తం ఆరుగురు వివిధ సమస్యలపై దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ సత్యకుమారి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన సమస్యలను రెండు మూడు రోజుల వ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్థికపరమైన అంశాలపై అవసరమైన అంచనాలను రూపొందించి తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా విభాగాధిపతులను ఆదేశించారు.

ఈ కార్యక్రమాల్లో అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వి చరణ్, స్మార్ట్ సిటీ ఎస్‌ఈ వెంకటరావు,ఈఈ మాధవి, మేనేజర్ కర్రి సత్యనారాయణ, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## సరుకులు రికార్డులు పక్కాగా నిర్వహించాలి

**- జిసిసి గోదాం తనిఖీలో ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్**





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** జిసిసి గోదాములలో నిత్యావసర సరుకులకు సంబంధించినరికార్డులన్నీపక్కాగానిర్వహించాలని రంప చోడవరంఐటీడీఏప్రాజెక్టుఅధికారి సూరజ్ గనోరే జిసిసి అధికారులను ఆదేశించారు. మారేడుమిల్లిలో జిసిసి గోదాం ను రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ముందుగా ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ జిసిసి గోదాంలో ఎన్ని మెట్రిక్ టన్నుల బియ్యం ఉన్నది అదేవిధంగా ఇతర నిత్యావసర సరుకులు ఏం ఉన్నాయో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరఫరా చేయాలన్నారు. మండలంలో ఎన్ని రేషన్ డిపోలో ఉన్నాయి, ఎన్ని కుటుంబాలు ఉన్నాయి, ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి ప్రతీ నెలా ఎన్ని మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం వస్తున్నది ఆయన ఆరా తీశారు. ప్రస్తుతం ఈ గోదాంలో ఎన్ని మెట్రిక్ టన్నుల రేషన్ ఉన్నది, అదేవిధంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలకు, ఆశ్రమ పాఠశాలలకు ఎన్ని మెట్రిక్ టన్నుల రేషన్ సరఫరా చేయుచున్నది ఆయనఆరాతీశారు.నిత్యావసర సరుకుల కు సంబంధించిన రికార్డులు ఎప్పటికప్పుడు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.


రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మారేడుమిల్లి,వైరామవరంమండలాల ఎగువ ప్రాంతాల్లోని తెల్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు ప్రతీ నెలా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం సరఫరా చేయాలన్నారు. వై.రామవరం ఎగువ ప్రాంతం, మారేడుమిల్లి మండలంలో ఎన్ని డి ఆర్ డిపోలు ఉన్నవి అదేవిధంగా ఎన్ని సబ్ డిపోలు ఉన్నాయి ఆయన ఆరా తీశారు. రేషన్ బియ్యం సరఫరా చేయడంలో ఎవరైనా నిర్లక్ష్యం వ్యవహరిస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఏ.వి. రమణ, జిసిసి సీనియర్ మేనేజర్ ముర్ల నాగ వెంకట రాజారెడ్డి, గోడౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కు ఏపీఎన్‌జిజివో అసోసియేషన్ శుభాకాంక్షలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కలెక్టర్‌గా సోమవారం భాద్యతలు స్వీకరించిన సగిలి షణ్మోహన్‌ని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఏపీఎన్‌జిజివో అసోసియేషన్ అధ్యక్షలు మరియు జెఎసి చైర్మన్ గుద్దటి రామ్‌మోహన్‌రావు, కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, కార్యవర్గం అందరూ కలిసి కలెక్టర్‌కి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు అందరినీ కలెక్టర్‌కి పరిచయం చేసినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాఅధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు సరెళ్ల చంద్రరావు, పి.పాండు రంగారావు, సంయుక్త కార్యదర్శులు నీలపాల వీరబాబు,బి.శ్రీనివాసరావు, కాకినాడ సిటీ యూనిట్ నుండి అధ్యక్ష –కార్యదర్శులు అరదాడి సత్తిరాజు, వై.రామకృష్ణ, బి.జయలక్ష్మి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




సూర్య
తూర్పుగోదావరి
మంగళవారం
25 జూన్ 2024
2


# ఘనంగా రాజ్యలక్ష్మి అమ్మవారి జాతర



అంబాజీపేట, మేజర్ న్యూస్ : తొండవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి పూజ ఘటాలను పురవీధుల్లో ఊరేగించారు. అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని మంగళవారం నిర్వహించనున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే అమ్మవారి జలకాన్ని ఈనెల 29న జరుగుతుందన్నారు.

# మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా స్థిరపడాలి

- ఎమ్మెల్యే పంతం నానాజీ



కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా స్థిరపడి, వారి కాళ్లపై వారు నిలబడాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. సోమవారం గుడారిగుంట ఆయన నివాసం వద్ద ఇద్దరి నిరుపేద మహిళలకు పంతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపూరు గ్రామానికి చెందిన విజయలక్ష్మి, నాగ వీరలక్ష్మి అనే ఇద్దరు మహిళలకు కుటుంబ పోషణ నిమిత్తం కుట్టుమిషన్లు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుత సమాజంలో మగవాడి సంపాదనతో పాటు ఆడవారు కూడా ఎంతో కొంత సంపాదిస్తే కుటుంబంలో ఏ లోటు లేకుండా ముందుకు సాగుతుందని, రాబోయే రోజుల్లో ఈ కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా జనసేన పార్టీ నుండి సహాయం అందిస్తామని ఆయన భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ జనసేన పార్టీ మండల కార్యదర్శి వేణు, జనసేన నాయకులు సలాది శ్రీను, శాండీ తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత ప్రాజెక్ట్‌లపై దృష్టి

- మైలవరపు సత్యనారాయణ





కాకినాడ, మేజర్‌న్యూస్ : ప్రజలకు అవసరమైన శాశ్వత ప్రాజెక్ట్‌ల రూపకల్పనపై దృష్టిపెడతానని,అందుకులయన్స్ సీనియర్ నాయకులతో పాటు సభ్యుల సహాయ సహకారాలతో అమలుచేయడానికి కృషి చేస్తానని మైలవరపు సత్యనారాయణ(ఎమ్మెస్సార్వి)అన్నారు. లయన్స్ ఎలైట్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమం స్థానిక చల్లా ఫంక్షన్ హాల్‌లో ఎన్.వి.వి.సుబ్రహ్మణ్యం అధ్యక్షత జరిగింది.ఈవేదికపై క్లబ్2024-25సంవత్సరానికినూతన అధ్యక్షులుగా ఎమ్మెస్సార్వి, కార్యదర్శిగా కె.వి.ఆర్.వరప్రసాద్, కోశాధికారిగా టి.వి.వి.సత్య నారాయణలచే పిడిజి డాక్టర్ బాదం బాలకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించి పదవీ బాధ్యతలను స్వీకరింప చేసారు. అనంతరం సమావేశంలో ఎమ్మెస్సార్వి మాట్లాడుతూ లయన్స్ ఎలైట్ క్లబ్‌కి ఎంతో సేవా చరిత్ర ఉందని, దానిని పరిరక్షించుకుంటూ మరింతంగా పేరు ప్రఖ్యాతులు తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. క్లబ్ వ్యవస్థాపకులు, మల్టిపుల్ కౌన్సిల్ కార్యదర్శి ముంజులూరి విశ్వేశ్వరరావు ఆశయాలకు అనుగుణంగా క్లబ్‌ను సేవా ప్రగతిలో నడిపిస్తానన్నారు. ముఖ్య అతిధిగా రెండు తెలుగు రాష్ట్రాల లయన్స్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ దామెర శ్రీశాంతి (విజయవాడ) పాల్గొని ప్రసంగిస్తూ అంతర్జాతీయ లయన్స్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్‌ను డాక్టర్ బాదం బాలకృష్ణలో మనం చూడవచ్చునని, నిరంతరం సేవ కోసమే తపించే వ్యక్తి మీకు అందుబాటులో ఉండడం అదృష్టంగా భావించాలని, వారి సూచనలకు అనుగుణంగా లయన్స్ సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా సూచించారు. లయన్స్ డిస్ట్రిక్ట్‌లో సేవా కార్యక్రమాల నిర్వహణలో ముంజులూరి విశ్వేశ్వరరావుకు ప్రత్యేక గుర్తింపుతో పాటు గౌరవం కలిగి ఉండడం లయన్స్ ఎలైట్ క్లబ్‌కు వరంగా ప్రస్తావిస్తూ ఆయన మార్గదర్శకంలో సమాజ అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా కోరారు. ప్రధాన వక్తగా పాల్గొన్న కేంద్ర ప్రభుత్వ జలవిజ్ఞాన సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.వి.విజయకుమార్ మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్ల నేడు సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టడం ద్వారా భవిష్యత్ తరాల వారికి సురక్షితమైన నీరు,గాలి, వాతా వరణాన్ని అందించిన వారం అవుతామని, ఈ అంశంలో తమ సంస్థ కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వ జలవిజ్ఞాన సంస్థ శాస్త్రవేత్త కె.వి.ఆర్.వరప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో తాగునీటి సంరక్షణతో పాటు నీటి పరిరక్షణ అంశంపై శాస్త్రవేత్తలు మరియు ప్రముఖులచే ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించదలిచామని, అందుకు సభ్యులందరూ సహాయ సహకారాలు అందించాల్సిందిగా కోరారు.

ఇదే వేదికపై నూతనంగా ఇనోదయ హాస్పిటల్ అధికారి వడ్డాది ఆదిత్య, గునుపూడి సుబ్బారావు గుప్తా, గంధం సతీష్, కందాళం ప్రసాద్, కోటా ప్రసాద్‌లచే ప్రమాణ చేయించి క్లబ్ సభ్యత్వాన్ని ముంజులూరి విశ్వేశ్వరరావు అందజేసారు. లయన్స్ ఎలైట్ నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా పి.మంగరాజు, ఎం.జి.ఆర్.సాగర్, సంయుక్త కార్యదర్శిగా పి.వి.రాఘవరావు, క్లబ్ జాయింట్ ట్రెజరర్‌గా, టి.శివ కుమార్, క్లబ్ చైర్స్‌పర్సన్స్‌గా కెప్టెన్ ఎ.మల్లిఖార్జునరావు (సర్వీస్), కటకం శ్రీనివాస్ (మెంబర్‌షిప్), ఎం.వి.శాస్త్రి (క్లబ్ మార్కెటింగ్), పి.రవిశంకర్ (లియో క్లబ్ అడ్వయిజర్), కె.వి.ఎస్.సీతా రామ్ (ఎల్.సి.ఐ.ఎఫ్ కోఆర్డినేటర్), క్లబ్ అడ్మినిస్ట్రేటర్‌గా ముంజులూరి విశ్వేశ్వరరావు, డైరెక్టర్లుగా బడే గోవిందరావు, మామిడాల వెంకట సుబ్రహ్మణ్యం, ఆర్.పి.ఆర్.విఠల్, రంగాభట్ల శ్రీనివాసరావు, ఎన్.సత్తిరెడ్డి, చల్లా శ్రీనివాస నిరంజన్, గూటూరు సత్యనారాయణ, పైడా వెంకటనారాయణ ప్రభృతులు బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు డాన్స్ టీచర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణ నృత్య రూపకాన్ని సుమారు గంటన్నర పాటు అద్భుతంగా ప్రదర్శించారు.

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి శ్రీకారం



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం,పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా.కే.మాధవీలత శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అత్యంత ప్రశాంతంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించాలని వివిధ శాఖల జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఎన్. తేజభరత్, డి ఆర్ ఓ జి. నరసిం హులు వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జులై 10న కాకినాడ పోర్టు పరిశ్రమల బంద్‌కు భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ పిలుపు

- పోర్ట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ డిమాండ్



కాకినాడ,మేజర్‌న్యూస్ : భారత్ విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు, ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వాలు మారిన పోర్టు పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు ఎక్కడ పరిష్కారం కావడం లేదని, యాజమాన్యం కాంట్రాక్టర్ల దోపిడీకి గురవుతున్నా కార్మికశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినటు వ్యవహరిస్తున్నారు అని, ఎన్.ఎఫ్.సి.ఎల్. పరిశ్రమను వెంటనే తెరిపించాలని, రాక్ సిరామిక్స్ అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, పోర్ట్‌లో 12 గంటలు పని విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటలు పని విధానాన్ని అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎంఐ, పీఎఫ్ తోపాటు కార్మిక చట్టాలు అమల య్యేలా చూడాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, 14 సంవత్సరాలు దాటుతున్నా ఇంకా కాంట్రాక్ట్ కార్మికులకు బేసిక్ పెంచకపోవడం దారుణమని, కాంట్రాక్ట్ పద్ధతిని రద్దు చేసి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ తదితర డిమాండ్ల సాధ నకై జూలై 10 -2024న కాకినాడ పోర్టు పరిశ్రమలలో పనిచే స్తున్న కాంట్రాక్ట్ కార్మికులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్.సి.పి.ఐ.) పిలుపునిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎం.నాగమణి, కమిటీ సభ్యులు వి.మంగ, శివకోటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించాలి

- మౌలిక సౌకర్యాలు కల్పించాలి
- ఎస్.ఎఫ్.ఐ. డిమాండ్



కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించాలి, మౌలిక సౌకర్యాలు కల్పించాలి అని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతన కలెక్టర్‌కి ఎస్ఎఫ్ఐ బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముందుగా జిల్లా కలెక్టర్‌కి ఎస్ఎఫ్ఐ బృందం పుస్తకం ఇచ్చి స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులు విద్యను అభ్యసించేటువంటి ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 13వ తేదీన ప్రారంభమయ్యాయి. సుమారుగా పాఠశాల ప్రారంభమయ్యి పది రోజులు అవుతున్న నేటికీ మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఏడవ తరగతి విద్యార్థులకు ఒక్క పాఠ్య పుస్తకం కూడా అందించలేదు. పాఠ్య పుస్తకాలు లేకుండా విద్యార్థులు ఏ విధంగా చదువుకోవాలి అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం ఇచ్చే ఏకరూప దుస్తులు ఈ సంవత్సరం ఇంకా ఇవ్వలేదు అని, తక్షణమే ఏకరూప దుస్తులు అందించాలని అన్నారు. పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులు పీల్చుకుని తింటున్నారు అనీ, ప్రైవేట్ విద్యాసంస్థలో ఫీజుల నియంత్రణ చేయాలని, అదేవిధంగా జీవో నెంబర్-2 కి వ్యతిరేకంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ అమ్మకాలను నిషేధించాలని, అటువంటి విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కాకినాడ జిల్లా కమిటీగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.మణికంఠ, కాకినాడ రూరల్ అధ్యక్షులు రాజేష్, రూరల్ నాయకురాలు వర్ణిక, నగర నాయకులు జయరాం తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజుల పాటు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు

- ఏపి ఆర్‌సెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు నిర్వహణ
- మెరిట్ లిస్ట్ మరియు రోస్టర్ పాయింట్స్ ప్రాతిపదికన పిహెచ్‌డి కొరకు ప్రవేశాలు
- జెఎన్టీయుకె విసి ప్రసాదరాజు వెల్లడి




కాకినాడ,మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ కామన్‌ఎంట్రన్స్‌టెస్ట్(ఏపిఆర్‌సెట్)2023-24లో రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ),ఎలక్ట్రానిక్స్& కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగాలలో అర్హత సాధించిన అభ్యర్థులకు జెఎన్‌టియుకెలో ది.24.06.2024 సోమవారం నుండి నాలుగు రోజుల పాటు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాద రాజుతెలిపారు.సోమవారంఉదయంవిసికాన్ఫరెన్స్‌హాలునందుఆర్&డిడైరెక్టర్ ప్రొ.వి.రవీంద్ర అధ్యక్షతననిర్వహించినసమీక్షాసమావేశంలో ఉపకులపతిప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు బోర్డ్‌ఆఫ్‌స్టడీస్(బిఓఎస్) ఛైర్మన్‌లు, విభాగాధిపతులు ,ఇంటర్నల్ మరియు ఎక్స్‌టర్నల్ మెంబర్స్‌తో ఏపిఆర్‌సెట్-2023-24ఇంటర్వ్యూల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ ఏపి ఆర్‌సెట్‌లో ఈఈఈ మరియు ఈసిఈ విభాగాలలో రాష్ట్రవ్యాప్తంగా అర్హత సాధించిన అభ్యర్థులకు ఈనెల 24 నుండి 27వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులను మెరిట్ లిస్ట్ మరియు రోస్టర్ పాయింట్స్ ప్రాతిపదికన 2023-24 విద్యా సంవత్సరానికి గాను పిహెచ్‌డి కొరకు ప్రవేశాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈఈఈ విభాగం నుండి ఎఫ్‌యుఆర్‌డైరెక్టర్ ప్రొ.ఎస్.శివనాగరాజు, డిఏఎ ప్రొ.కె.వెంకటరెడ్డి,ప్రొ.ఎం.నాగేశ్వరరావు, ప్రొ.టి.మురళీ మోహన్, విభాగాధిపతి ప్రొ.కె.రవీంద్ర, డా.ఎన్.సుమతి, జెఎన్‌టియుఏ కలికిరి నుండి ప్రొ.ఎం.వెంకటేశ్వరరావు, ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రొ.జి.ఏసురత్నంలు ఏపి ఆర్‌సెట్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, ఈసిఈ విభాగం నుండి ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొ.ఎన్.బాలాజీ, ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.బి.టి.కృష్ణ, ప్రొ.ఎం.శైలజ, గ్రీన్ ఇనీషియేటివ్స్ డైరెక్టర్ ప్రొ.కె.పద్మప్రియ,యుసిఇకెవైస్ ప్రిన్సిపాల్ ప్రొ.యువి.రత్న కుమారి, విభాగాధిపతి డా.బి.లీలాకుమారి, ఆంధ్రా యూనివర్సిటీ నుండి ప్రొ.పి.రాజేష్ కుమార్, జెఎన్‌టియుఏ పులివెందుల నుండి డా.ఎస్.చంద్రమోహన్‌రెడ్డిలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు.

ఈఈఈ విభాగానికి225 మందికి మూడు రోజుల పాటు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, ఈసిఈ విభాగానికి 364 మందికి నాలుగు రోజుల పాటు ఇంటర్వ్యూలునిర్వహిస్తామన్నారు.సోమవారంఈఈఈ విభాగానికి సంబంధించి 75మందికి, ఈసిఈ విభాగానికి సంబంధించి 90మందికి డైరెక్టర్ అడ్మిషన్స్, ఆర్&డి డైరెక్టరేట్‌ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కె.వి.రమణ,రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత,ఓఎస్‌డిప్రొ. డి.కోటేశ్వరరావు, ఆర్&డి డైరెక్టర్ ప్రొ వి.రవీంద్ర, డైరెక్టర్ అకడమిక్ ఆడిట్ (డిఏఏ) ప్రొ.సి.హెచ్.సాయిబాబు,ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ప్రొ.ఎస్.శివనాగరాజు, డిఏపి ప్రొ.కె.వెంకటరెడ్డి,ఐక్యూఏసి డైరెక్టర్‌ప్రొ.ఎన్.బాలాజీ, ఐఐఐపి &టి డైరెక్టర్ ప్రొ.బి.టి.కృష్ణ,గ్రీన్‌ఇనీషియేటివ్స్‌డైరెక్టర్ ప్రొ.కె.పద్మప్రియ,బోర్డ్‌ఆఫ్ స్టడీస్ (బిఓఎస్) ఛైర్మన్‌లు, విభాగాధిపతులు, ఇంటర్నల్ మరియు ఎక్స్‌టర్నల్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం నియోజకవర్గంలో మొదలైన సివిల్ సప్లై హమాలీ కూలీల కష్టాలు

- వైసీపీ ప్రభుత్వ విధానాలు రద్దుచేసి ఎం.ఎల్.ఎస్ పాయింట్స్‌ను యధావిధిగా కొనసాగించాలి



పిఠాపురం, మేజర్ న్యూస్ : ఏపీ స్టేట్ సివిల్ సప్లై స్ కార్పొరేషన్ హమాలి వర్కర్స్ ఏఐటియుసి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పిఠాపురంలో స్థానిక సివిల్ సప్లై గోడౌన్‌ల వద్ద గొల్లప్రోలు సివిల్ సప్లై హమాలీ మేస్త్రి రమణ అధ్యక్షతన నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సివిల్ సప్లై హమాలిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తలాటం వీర వెంకటరావు (వీరబాబు), ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. వీరబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులు పనిచేస్తున్నా కాకినాడ జిల్లాలో ఏడు పాయింట్లు కొనసాగుతున్నాయని, అందులో గొల్లప్రోలు, దివిలి ఎం.ఎల్.ఎస్ మండలాల లెవెల్ స్టాక్ పాయింట్స్) రూట్ పాయింట్స్ రవాణా చార్జీల మిగులుకొరకు గత వైసిపి ప్రభుత్వం మార్చిందని, దీనివల్ల గొల్లప్రోలు,దివిలి ఎం.ఎల్.ఎస్ పాయింట్ల వద్ద పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీ కూలీలకుఉపాధి కరువైందని ఆయన అన్నారు. మా హమాలీ సివిల్ సప్లై కార్మికుల సమస్యలపై ప్రజాప్రతినిధులు స్పందించాలని మా సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ గత జరిగిన ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పిఠాపురం పేరు మారుమోగిందని, అటువంటి పిఠాపురం నియోజకవర్గంలో గొల్లప్రోలులో అప్పుడే హమాలీలకు కష్టాలు మొదలయ్యాయని, వైసిపి ప్రభుత్వ విధానాలు, ఆదేశాలు రద్దు చేయకుండా పాత సీసాలో కొత్త సారా నింపే చందంగా గత ప్రభుత్వ విధానాల అధికారులు అమలు చేస్తూ హమాలీ కార్మికుల ఉపాధి కి భంగం కలిగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల లెవెల్ స్టాక్ పాయింట్స్ కాకినాడ జిల్లాలో ఏడు కొనసాగుతున్న అందులో దివిలి,గొల్లప్రోలు పాయింట్స్ రద్దు చేయడంలో అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని, కనీసం హమాలి కార్మికులకు సమాచారం ఇవ్వకుండా, వారితో చర్చించకుండా రూట్ మ్యాప్ పేరుతో గొల్లప్రోలు, దివిలి పాయింట్స్ రద్దు హమాలి కార్మికుల జీవన ఉపాధిని కొల్లగొట్టడం సరైన విధానం కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం రద్దు చేసిన గొల్లప్రోలు, దివిలు ఎం.ఎల్.ఎస్ పాయింట్స్ యధావిధిగా కొనసాగించాలని ప్రసాద్ అన్నారు. ఈ నిరసన ధర్నా అనంతరం పిఠాపురం రూరల్ శాసనసభ్యులు మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ఇన్చార్జి పిఠాపురం వారికి వినతిపత్రం అందజేయడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కేశవరపు అప్పలరాజు, రామకృష్ణ, శీను పాల్గొన్నారు.

# డ్రగ్స్‌తో మానసిక, సామజిక రుగ్మతలు - ఎస్ఐ శ్రీనివాస్



ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : డ్రగ్స్,గంజాయి, మత్తు పానీయాలు సేవించి యువత మానసిక రుగ్మత బారిన పడడంతో సామాజిక రుగ్మతకు కారణం అవుతారని ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. డ్రగ్స్ వినియోగం పై సోమవారం ఆయన మహాత్మా గాంధీ కాలేజీ నందు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినారు. సదస్సులో యువత ఏ విధంగా డ్రగ్స్‌కు, మత్తు పానీయాలకు ప్రభావితం అవుతున్నారు వాటి వల్ల కలిగే నష్టాలు సమాజంపై ప్రభావం, కుటుంబ సభ్యుల ఇబ్బందులు ఏ విధంగా ఉంటాయో మరియు యువత డ్రగ్స్ బారిన పడకుండా ఏ విధంగా ఉండాలో అవహగహ కల్పించారు.

డ్రగ్స్ సేవించడం వలన, మత్తు పానీయాలకు అలవాటు పడటం వల్ల యువత భవిష్యత్తులో వివిధ సమస్యలకు ప్రలోభాలకు గురై తమ భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని, మత్తు పానీయాలు సేవించడం వలన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొని నష్టపోతున్నారని తెలిపారు. యువత మత్తుకు బానిసలు కాకుండా డ్రగ్స్‌కు దూరంగా ఉంటే మంచి ఫలితాలు సాధిస్తారని, మత్తు పానీయాలు సేవించడం వలన ఏకాగ్రత కోల్పోయి మత్తుకు బానిస అయ్యి జీవితం పాడు చేసుకుంటున్నారని అన్నారు. ఈ సదస్సులో కరస్పాండెంట్ సెక్రటరీ పిఎస్ రాజు, ప్రిన్సిపాల్ బి.వి.ఆర్., సిబ్బంది పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్




కాకినాడ,మేజర్‌న్యూస్ : కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమమునకు49మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ గారికి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీనేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి,సకాలంలోసమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.

జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.జె.వి.భాస్కరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 24 అర్జీలు స్వీకరణ

- కమిషనర్ కె.దినేష్ కుమార్



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు స్పందన స్థానంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కు శ్రీకారం చుటీందని నగరపాలక నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి 24 అర్జీలను స్వీకరించామన్నారు. ఈ సందర్భంగా కే.దినేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పరిష్కారము చెయ్యాలని ఆదేశించడం జరిగిందన్నారు.

-ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు :త్రాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, భూఆక్రమణ, రోడ్లు తదితర సమస్యలు పై అర్జీ దారుల నుంచి ఫిర్యాదులు అందాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి, సూపరెంటెంట్ ఇంజనీర్ జి పాండురంగారావు , సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
మంగళవారం
25 జూన్ 2024



# ఆత్రేయపురంలో 'నేను బడికి వేళతా' అవగహన ర్యాలి



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : అందరికి అక్షరాస్యత కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేస్తుందని బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేల అందరూ కృషి చేయాలని మండల అభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. మండల విద్యాశాఖాధికారులు వరప్రసాదరావు, పాచ్చా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రోత్సాహకాలు అందిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సమావేశంలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎ.ఎల్.ఎస్. కో ఆర్డినేటర్ డి.రమేష్ మాట్లాడుతూ బడి బయట పిల్లలను గుర్తించి, సర్వే నిర్వహించి వారిని బడిలో చేర్పించాలని ఆయన కోరారు అనంతరం నేను బడికి పోతా కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, పి.వెంకటరాజు వై.వెంకటరాజు, ఉషారాణి,ఎస్.వి.వి. ఎస్.ఎస్. ప్రసాద్, తదితర ఉపాధ్యాయులు, ఎం.ఐ.ఎస్ రాంబాబు, సి.ఆర్.ఎం.టీ లు (సి.ఆర్.పి.లు) రాజేంద్ర ప్రసాద్, ఆత్మారావు,జాన్, సుధాకర్, పార్ట్ టైం ఇన్ స్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# నన్నయలో పిహెచ్.డి అడ్మిషన్స్‌కు ఇంటర్వ్యూలు



రాజానగరం, మేజర్ న్యూస్ : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణంలో ఏపీ ఆర్ సెట్‌లో అర్హత సాధించిన జియాలజీ మరియు మేనేజ్మెంట్ విభాగాల పీహెచ్.డి ప్రవేశాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. సోమవారం యూనివర్సిటీ సెమినార్ హాల్ మరియు ఈసీ హాల్లో జరిగిన ఇంటర్వ్యూల ప్రక్రియను రిజిస్టర్ ఆచార్య జి సుధాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2023 24 సంవత్సరానికి జియాలజీ మేనేజ్మెంట్ విభాగాల్లోని పిహెచ్డి పరీక్షలలో అర్హత సాధించిన విద్యార్థులకు నన్నయ విశ్వవిద్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. వీసీ ఆచార్య కె పద్మరాజు ఆదేశాల ప్రకారం ఇంటర్వ్యూలకు సంబంధించిన ఏర్పాటును పూర్తి చేస్తామని చెప్పారు. సోమవారం జియాలజీ విభాగంలో 30 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారని, అలాగే మేనేజ్మెంట్‌లో 320 విద్యార్థులకు గాను 80 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు జరిగాయని చెప్పారు. మిగిలిన విద్యార్థులకు ఈనెల 27వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలియజేశారు. ఆర్ సెట్ కన్వీనర్ సూచనల ప్రకారం అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లను అనుబంధ ధృవపత్రాలు తీసుకుని హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జియాలజీ మరియు మేనేజ్మెంట్ ఆచార్యులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి శ్రీకారం

**- ప్రజలు నుంచి స్వీకరించే అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలి**

**- ప్రజల నుంచి 84 అర్జీలను స్వీకరించాం**



ప్రజా సమస్యలపరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు నిర్ణీత కాలవ్యవదధి లో అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్. కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్‌కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించి ప్రజల నుండి వచ్చిన అర్జీలను కలెక్టర్ మాధవీలత.. జేసీ తేజ్ భరత్,డిఆర్ఓనరసింహులుతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.కె.మాధవీలత మాట్లాడుతూ ఈరోజు ప్రజల నుంచి 84అర్జీలను స్వీకరించడం జరిగిందని, ఇందులో ఆన్లైన్ 80ఆఫ్ లైన్ 4ఉన్నాయన్నారు.ఆయాశాఖలజిల్లాస్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచించారు.జిల్లాలో ఏ ఒక్క డయేరియా నమోదు కాకుండా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ అయినందున తాగునీటి కలుషితం కాకుండా, మురికి నీటి కుంటలు లేకుండా మున్సిపల్, పంచాయతీ అధికారులు దృష్టి సారించలాన్నారు. ప్రజారోగ్య భద్రతకు అత్యంత ప్రధాన్యతనిస్తూ పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకుల్లో క్లోరిన్ టాబ్లెట్స్, పబ్లిక్ కుళాయిల వద్ద బ్లీచింగ్ పౌడర్ వేయాలని, విద్యాసంస్థలు, పబ్లిక్ గ్యాదరింగ్ ప్రదేశాలు, మార్కెట్‌లను పారిశుధ్యం లోపించకుండా చూడలన్నారు. నీటి నిల్వలు ఉన్నచోట గంబూజియా చేపలను పెంచాలని సంబంధిత. అధికారులను ఆదేశించారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

వచ్చిన అర్జీలలో కొన్ని:రాజానగరం మండలం వెలుగు బంద గ్రామానికి చెందిన రుద్ర రాజు వెంకట రవికుమార్ నా పొలం డాక్యుమెంట్లు పరిశీలించి సారి హద్దులు సర్వే చేసి ఇప్పించాలని అర్జీలో కోరారు. కొవ్వూరు మండలం పెనకన మెట్ట గ్రామానికి చెందిన నూతంగి చిన్న వెంకాయమ్మ తన కొడుకు లక్ష్మణరావు నతన మూడు సెంట్ల భూమిని ఆక్రమించడాం కాకుండా ఇంట్లోంచి గెంటి వేసారన్నారు. మా అబ్బాయి కోడలు నన్ను కొడుతున్నారని, వృద్ధాప్యంలో ఉన్న నాకు వారినుంచి రక్షణ కల్పించి నాభూమిని నాకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.రాజానగరం మండలం వెలుగు బంద గ్రామానికి చెందిన కాళ్ల నాగేశ్వరరావు జగనన్న కాలనీలో నాకు స్థలాన్ని ఇచ్చి సుమారు సంవత్సరం దాటుతోందని, కానీ మాకు ఇప్పటివరకు లోన్ రాలేదని, కావున నా ఒరిజినల్ డాక్యుమెంట్స్ లేదా లోన్ అయినా మంజూరు చేయాలని వారు ఆ అర్జీలో కోరారు. రాజమండ్రి పట్టణానికి చెందిన గంట సత్యనారాయణ తన అర్జీలో తన భార్య గంటి కనకదుర్గ పేరుమీద గూడ్స్ ఆటో కొన్నాము. కాకినాడ కు చెందిన నాగిరెడ్డి శ్రీనివాస్ అనే వ్యక్తికి ఆటో అమ్మి వేస్తూ వాయిదాలు చెల్లించాలని కాగితాలు వ్రాసుకుని అమ్మి వేయడం జరిగింది.

శ్రీనివాసు మూడు వాయిదాలు కట్టి మిగతా వాయిదాలు కట్టడం లేదు. పోలీస్ కేసు పెట్టిన స్పందించడం లేదు. కావున న్యాయం చేయాలని వారు ఆ అర్జీలో కోరారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజభరత్, డిఆర్ఓ జి.నరసింహులు పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి.స్వామి నాయుడు, డియంహెచ్ఓ డా.కె.వేంకటేశ్వర రావు, సీపీఓ ఎల్. అప్పల కొండ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కె. విజయ కుమారి, డిఎల్‌డిఓ పి. వీణాదేవి, సివిల్ సప్లై జిల్లామేనేజరు , ఎస్ఈపిఆర్ ఎబివి ప్రసాద్, ఎస్ఈఆర్ డబ్ల్యు ఎస్‌డి.బాల శంకరరావు, డిఎల్ డివో వి. శాంతమణి పలువురు జిల్లా శాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

**- ఎంఈఓ శివరామకృష్ణయ్య**



సామర్లకోట, మేజర్ న్యూస్ : బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ఆ విధానం ప్రతి ఒక్కరు అమలు చేయాలని సామర్లకోట మండల విద్యాశాఖ అధికారి వై శివరామకృష్ణయ్య అన్నారు సోమవారం సామర్లకోట మండలం గొంచాల పట్టణ పరిధిలోని కరప ట్యాంకు బివిఆర్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల పరిధిలో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా సామర్లకోట పాఠశాల-నందు పాఠశాల పరిధిలో గల అంగన్వాడీ కార్యకర్తలు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగినది. సమావేశం అనంతరం పాఠశాల పరిధిలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. బడి ఈడు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించడం పై అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల పరిధిలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల వివరాలు సేకరించి పాఠశాలలో నమోదు చేయించడం జరిగింది. పాఠశాల పరిధిలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలు సుమారు 40మంది ఉండగా, 40 మందిని పాఠశాలలో నమోదు చేయించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి వై.శివ రామకృష్ణయ్య తెలిపియున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుల్తాన్ బీబీ అంగన్వాడి కార్యకర్తలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డయేరియా ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

**- జిల్లా మానవ హక్కుల సంఘం**



సామర్లకోట, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ప్రాణాంతక డయేరియా వ్యాధి ప్రబలి పలువురు రోగాల బారిన పడడం జరిగిందని, ఈ వ్యాధి సామర్లకోట పరిసర ప్రాంతాలకు విస్తరించకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ,సంఘా సభ్యులు ఎస్. రెహమాన్, జుత్తుక అప్పారావులు సోమవారం మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పలకొండ మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాలు మరియు సామర్లకోట మండలం వేట్లపాలెం లో డయేరియా విస్తరించడం, కొమ్ముజు సత్యవతి అనే మహిళ మరణించడం సైతం జరిగిందని కాగా ప్రాణాంతకమైన ఈ వ్యాధి సామర్లకోట పట్టణంలో వ్యాపించకుండా శానిటేషన్ పూర్తిస్థాయిలో శుభ్రంగా వుంచి, డ్రైనేజీ కాలువలను సుప్రపరిచి బ్లీచింగ్ వేసి, దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు చేపట్టాలని, పైప్ లైన్ లీకులు అరికట్టి పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును సరఫరా చేయాలని, పలు దుకాణాల్లో అమ్ముతున్న తినుబండరాలు నిలబండకుండా మరియు పట్టణంలో టిఫిన్ భోజనం తదితర హోటల్లో నిల్వ ఉంచిన మాంసం వాడకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు కోరుతూ వినత పత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు.

# ఖండవల్లిలో వెంకటేశ్వర స్వామి విగ్రహం ధ్వంసం

**- భక్తుల ఆందోళన**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం : ఎస్సై మూర్తి**



పెరవలి, మేజర్ న్యూస్ : ఖండవల్లి గ్రామంలో జూన్ 23వ తేదీ రాత్రి వెంకటేశ్వర స్వామి వారి విగ్రహాన్ని కొద్దిమంది గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. పెరవలి ఎస్సై ఏజిఎస్ మూర్తి ఆధ్వర్యంలో పోలీస్ వారు గ్రామంలో శాంతి భద్రతలునెలకొల్పటానికి కృషి చేస్తున్నారు. దీనిపై మేజర్ న్యూస్ పెరవలి ఎస్ఐ మూర్తిని వివరాలు అడగగా మే 10వ తేదీ తేదీన ఉ.2.00 గం సమయం లో ఖండవల్లి 16వ నెంబరు జాతీయ రహదారి ప్రక్కన ఉన్న కనకదుర్గమ్మ గుడి ప్రక్కన, మార్కెట్ యార్డ్ నందు ఎటువంటి ముందస్తు పర్మిషన్ లేకుండా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విగ్రహం ఏర్పాటు చేసియున్నారు. ఖండవల్లి వీఆర్వో ఫిర్యాదు పై మే 10 వ తేదీన కేసు నమోదు చేయడం జరిగినది. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ గుడి కమిటీ సభ్యులు కొందరు విగ్రహ ప్రతిష్ఠాపనపై అభ్యంతరం వ్యక్తం చేసినారు. దీనిపై గుడి కమిటీ సభ్యులు, ప్రజలు సమావేశం నిర్వహించిన సమస్య పరిష్కారం అవ్వలేదని తెలిపారు. అయితే జూన్ 23వ తేదీ ఆదివారం రాత్రి 11.30 గంటల తర్వాత కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు సదరు స్థలంలోకి ప్రవేశించి, శ్రీవేంకటేశ్వర స్వామి విగ్రహాన్ని తీసి ఖండవల్లి గ్రామం లో రైతు భరోసా కేంద్రం వద్దకు తెచ్చి పెట్టినట్లు, సదరు విగ్రహం తరలించు క్రమం లో విగ్రహం కొంత బాగం ధ్వంసం అయినది అన్నారు. దీనిపై గ్రామస్తులు కొద్దిమంది ఆందోళన చేయగా పోలీస్ వారి జోక్యంతో గొడవ సద్దుమణిగింది. సదరు విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు పెరవలి ఎస్ఐ ఏ.జి.ఎస్ మూర్తి తెలియజేశారు.

# ప్రతీకారాలు కాదు... అభివృద్దే నా ఎజెండాగా పనిచేస్తా

**- ఎమ్మెల్యే నల్లమిల్లి**



అనపర్తి,మేజర్ న్యూస్ : ప్రతీకారాలు తీర్చుకోవడం నా ఆలోచన కాదని, నియోజకవర్గ అభివృద్ధి నా ఎజెండా అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని, రామవరం గ్రామంలో శిధిలావ్యవస్థలో ఉన్న శివాలయ పునర్నిర్మాణం గురించి గ్రామస్తులతో నల్లమిల్లి చర్చించారు. ఈ సందర్భంగా నల్లమిల్లి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నన్ను ఇబ్బంది పెట్టిన వారిపై ప్రతీకారాలు తీసుకునే విధానం నాది కాదని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధానమైన ఎజెండా అని అందుకోసం నేను చేపట్టే అధికార కార్యక్రమాల కోసం అందరూ కలిసి రావాలని, అందరి సహకారంతోనూ అభివృద్ధికి శ్రీకారం చుడతామన్నారు. రామవరం గ్రామంలోని పురాతన శివాలయాన్ని పునరుద్ధరించేందుకు ఆలోచన వచ్చిందని దానిని ప్రజల సమక్షంలో ఉంచి నిర్ణయాలు తీసుకుని తద్వారా శివాలయ నిర్మాణం చేపడదామని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ఉన్నంతలో రాబడతానని మిగిలిన నిర్మాణం కోసం ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తే శివాలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామ ప్రముఖులు, పారిశ్రామికవేత్త మేడపాటి రామలింగారెడ్డి సారధ్యంలో ఈ నిర్మాణాన్ని చేపట్టాలని అంతా పారదర్శకంగా సాగాలని ఆలోచనతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసామన్నారు. ఆలయ నిర్మాణం పార్టీలకతీతంగా జరపటం కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని అందరూ కలిసి వస్తే ఒక బృహత్తరమైన ఆలయాన్ని నిర్మించుకోవచ్చని రామకృష్ణారెడ్డి అన్నారు. తన పదవీకాలంలో రామదాసు పుంత రోడ్డు కోసం కోటి రూపాయలు నిధులు తేవడం జరిగిందని దాదాపు 70% పనులు పూర్తయ్యాక ప్రభుత్వం మారిపోవడంతో ఆ పనులను అప్పటి వైసిపి మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డికి కాంట్రాక్టర్ కి మధ్య ఏమి తేడా వచ్చిందో తెలియదు కానీ నిలిపివేయడం జరిగిందన్నారు.ఈ ఐదేళ్లు రోడ్లన్నీ శిధిలమై శిధిలావస్థకు వచ్చాయని వాటిని పునరుద్ధరించడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు.అలాగే అనపర్తి నియోజకవర్గంలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలు ఉన్నాయని వాటిని కూడా అభివృద్ధి చేసి ఒక ఆధ్యాత్మిక కేంద్రాలుగా విలసిల్లేలా తయారు చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు,సర్పంచ్ గంగభవాని,పారిశ్రామికవేత్తలు మేడపాటి రామలింగారెడ్డి,కర్రి వెంకటరెడ్డి, కొవ్వూరి వీర రాఘవరెడ్డి, గొలుగూరి వీర రాఘవరెడ్డి (జీవి), చింత సురేష్ రెడ్డి, కర్రి సత్యనారాయణరెడ్డి, నెంబర్ వన్ శ్రీను, ఎంపీటీసీలు గౌతమి, భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.

# నేడు మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు వివిధ శాఖల సమన్వయ సమావేశం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాఢ మాస జాతర మహోత్సవాలు జూలై 5వ తేది నుండి ఆగష్టు 10వ తేది వరకు (5-7-2024 నుండి 10-08-2024 వరకు) 37 రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించబడునని దానికి సంబంధించి మంగళవారం ఉదయం 11 గంటలకు ఆర్డీఓ జె.సీతారామారావు ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించబడునని దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు తెలిపారు.

# వెలుగు సీసీలపై చర్యలకు డిమాండ్



రంపచోడవరం,మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో డ్వాక్రా రుణాలు వ్యవహారంలో అవినీతికి పాల్పడిన వెలుగు సీసీల పై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటిడిఎ కార్యాలయం వద్ద వెలుగు మండల సమాఖ్య డ్వాక్రా మహిళలు సోమవారం ఆందోళన చేశారు. రంపచోడవరం ఐటిడిఎ వద్ద దేవిపట్నం మండలం డ్వాక్రా మహిళలు అవినీతికి పాల్పడిన వెలుగు సీసీల పై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అవినీతికి పాల్పడిన సీసీల కు సపోర్ట్ చేస్తున్న వెలుగు ఏపీడిని సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని నినాదాలతో ఆందోళన నిర్వహించారు. ఐటిడిఎ ఏపిఓ, వెలుగు ఏపీడి ఆందోళన వద్దకు వచ్చి సర్ది చెప్పే ప్రయత్నం చేయగా అక్కడే బైఠాయించి తక్షణమే ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రావాలని డిమాండ్ చేశారు. పిఓ వచ్చే వరకు కదిలే పరిస్థితి లేదన్నారు. తర్వాత సాయంత్రం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే రావడం తో సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ వెలుగు అవినీతి పై రిపోర్ట్ తయారు చేయమని ఐటీడీఏ ఏపీఓ ను ఆదేశించారు. అనంతరం సీసీల పై చర్యలు తీసుకోమని డిమాండ్ చేస్తూ ఆందోళనకారులు వినతిపత్రాన్ని ప్రాజెక్టు అధికారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు లోత రామారావు, మట్ల వాణిశ్రీ, పల్లపు వెంకట్, కె.శాంతిరాజు, మండల సమాఖ్య లీడర్లు సంకురమ్మ, పోసమ్మ, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌ల ద్వారా పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం


**- జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద టిడిపి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ఈ వారం గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు బావ సామర్లకోట మండలం మేడపాడు గ్రామానికి చెందిన స్వర్గీయ మలిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి భార్య రమాదేవి ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్న క్యాంటీన్ ప్రారంభించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అనంతరం పేదవారికి భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ గత సంవత్సర కాలం పైబడి జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఎన్నికల కోడ్ కారణంగా గత రెండు మాసాలుగా అన్న క్యాంటీన్ నిలుపుదల చేశామని మళ్లీ గతవారం ప్రారంభించి పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నామని టిడిపి ప్రభుత్వం ఏర్పడిన కారణంగా జగ్గంపేటలో అన్న క్యాంటీన్ శాంక్షన్ అయి ఉందని అదేవిధంగా గోకవరం కిర్లంపూడి గ్రామాల్లో కూడా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసుకుంటామని ఐదు రూపాయలకే అన్నం పెట్టి పేదవారి ఆకలి తీరుస్తామని అన్నారు. అన్నఎన్టీఆర్ ఆశయం ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని కోరుకునేవారని దానిని నిజం చేస్తూ చంద్రబాబు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, రుచి హోటల్ నాగేంద్ర చౌదరి, కంటిపూడి రామారావు, అక్కిన సుదర్శన్ రావు, చిటికెల కన్నబాబు, ఇప్పర్ల సురేష్, బోళ్ల సతీష్, యల్లమల్లి సీఎం, పెనుమర్తి భాస్కరరావు, వేములకొండ జోగారావు, బోండా రాజేష్, బద్ది సురేష్, బచ్చల సుధీర్, దాపర్తి సీతారామయ్య, శిలామంతుల వీరబాబు, పోలినాటి ధర్మానందకుమారి, కురుమళ్ళ నాగేశ్వరరావు, రాయి సాయి, రిస్ రమణ, చేలికాని హరి, దేగల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పిలుస్తోంది రా....

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప.**



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : సోమవారం పెద్దాపురం పట్టణంలో సాగర్ మున్సిపల్ హైస్కూల్ నందు గ్రాడ్యూషన్ డే పురస్కరించుకుని పెద్దాపురం ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష అధ్యక్షతన అంగన్‌వాడీ పిలుస్తోంది రా...కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన ప్రమాణాలు పెంపొందిం చేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనా రాయణ, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ కొరిపూరి రాజు, మహారాణి సత్రం మాజీ ఛైర్మన్ తూతిక రాజు, యాళ్ళ వీరబాబు, లోహియా, ఆరిఫ్ ఆలీ, కురందాసు గణేష్, ఓబిలిశెట్టి నూకరత్నం గణేష్, గెడ్డం పెదకాపు, కొల్లి రాజు, యండమూరి కృపాచందు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## లూథరన్ హైస్కూల్‌లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



పెద్దాపురం,మేజర్‌న్యూస్: పెద్దాపురం పట్టణంలో స్థానిక లూథరన్ హైస్కూల్ నందు కాకినాడ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోఆదేశాల మేరకు పెద్దాపురం సెబ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలోసోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాలవ్యతిరేక దినోత్సవంలో భాగంగా జరుగుతున్న వారోత్సవాలు పురస్కరించుకుని విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, డిబేట్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులు శ్యామ్‌ప్రసాద్, నూకరత్నం, వైష్టవిలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జి.నళిని, ప్రధానోపాధ్యాయులు ఫిలిప్‌రాజు, స్కూల్ ఉపాధ్యాయ బృందం, సెబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రూ.3.82 లక్షలు శ్రీ మరిడమ్మ హుండీ ఆదాయం



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు సోమవారం ఉదయం అమ్మవారి హుండీలను వ్యవస్థాపక ధర్మకర్త డా.సిహెచ్.బ్రహ్మజీ, కార్యనిర్వాహణాధికారి సిహెచ్.రామ మోహనరావు, పెద్దాపురం డివిజనల్ ఇన్‌స్పెక్టర్ చల్లా ఉదయ్‌బాబు నాయుడు సమక్షంలో తెరిచి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇఓ తెలుపుతూ 93 రోజులకు గాను రూ.3,82,695/- దేవస్థానంకు ఆదాయం సమకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఓ జె.సత్యనారాయణ, ఆలయ సిబ్బంది, భక్త మండలి సభ్యులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు జిల్లా కలెక్టర్ బాధ్యతల నుంచి రిలీవ్ అయిన మాధవీలత

**– జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ కు బాధ్యతల అప్పగింత**
**– టీం తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌గా విధుల నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు**
**– బంగారు కొండ కార్యక్రమం ఒక మధురానుభూతి**
**– కలెక్టర్ మాధవీలత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా కు నూతన కలెక్టర్‌గా పి. ప్రశాంతి నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో జిల్లా కలెక్టర్ బాధ్యతలను జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్‌కి అప్పగించి బాధ్యతల నుంచి రిలీవ్ కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కె మాధవీలత తెలియ చేశారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్తగా ఏర్పడిన తూర్పు పశ్చిమ గోదావరి జిల్లా లను కలుపుతూ ఏర్పాటు చేసిన తూర్పు గోదావరి జిల్లాకు తొలి కలెక్టర్‌గా 2022 ఏప్రియల్ 4 వ బాధ్యతలు స్వీకరించి.. 26 నెలలుకు పైగా జిల్లాకు సేవలందించడంలో సహకరించిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, జాయింట్ కలెక్టర్, ఆర్ ఎంసి కమీషనర్, సబ్ కలెక్టర్, జిల్లా అధికారులు, ఆర్‌డీవోలు, మండల, పురపాలక సంఘాల అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు మాధవీలత తెలిపారు. సాంస్కృతిక రాజధానిగా ప్రసిద్ధి చెందిన తూర్పు గోదావరి జిల్లాలో విధుల నిర్వహణ పరంగా ఈ రెండేళ్ల కాలం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ రెండేళ్ళు జిల్లాలో పనిచేసిన కాలం ఒక ప్రత్యేక అనుభూతిని కలుగ చేసిందని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, మీడియా, ప్రజలు , స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన సహకారం తోడ్పాటు పట్ల భౌగోళికంగా, సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతిక రాజధానిగా కీలకప్రాంతమైన తూర్పు గోదావరి జిల్లాకు తొలి కలెక్టర్‌గా చేరిన దగ్గరి నుంచి తమదైన శైలిలో పనిచేస్తూ అనతి కాలంలోనే ప్రజా కలెక్టర్‌గా గుర్తింపు సాధించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండేవారు. ప్రజలు తమ సమస్యను చెప్పుకునేందుకు ఎవరు ఎప్పుడు వచ్చినా చిరునవ్వుతో పలకరించి.. సావధానంగా విని అప్పటికప్పుడు పరిష్కారానికి సంబంధిత అధికారులకు మార్గనిర్దేశనం చేసేవారు. దివ్యాంగుల విషయములో వారి వద్దకే వొచ్చి సమస్య విని సమస్య పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం, క్షేత్ర స్థాయిలో అధికారులకి ఆదేశాలు జారీ చెయ్యడం ఆమె ప్రత్యేకత. గౌరవ రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులతో పాటు ఇతర ప్రముఖల పర్యటనల సందర్భంలో సమర్ధవంతంగా ప్రోటోకాల్ నిర్వహణ, అతిథ్యం అందచెయ్యడంలో తనదైన ముద్ర వెయ్యడం జరిగింది. నూతనంగా జిల్లా ఏర్పాటు నేపథ్యంలో ఎన్నో సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొని సమర్ధవంతమైన మహిళా అధికారిగా పనిచేస్తూ అటు ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమన్వయం, సమీక్షా సమావేశాల ఏర్పాట్లు.. ఇలా ప్రతి విషయంలోనూ సూక్ష్మ ప్రణాళికతో పనిచేసి తనదైన ముద్ర వెయ్యడం జరిగింది. ముఖ్యంగా అకాల వర్షాలు, గోదావరికి వరదలు సమయంలో ముందస్తు కార్యాచరణ, జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆస్తి ప్రాణనష్టం లేకుండా అందరూ సమన్వ యంతో పని చెయ్యడం మరొక చక్కటి అనుభూతిని ఇచ్చిందన్నారు ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసి ప్రముఖుల మన్ననలు పొందారు. సమావేశాల నిర్వహణకు కలెక్టరు క్యాంపు కార్యాలయం వద్ద ప్రత్యేక సమావేశ మందిరం నిర్మించి కలెక్టర్‌గా ప్రత్యేకత సాధించారు. బంగారుకొండ చిన్నారుల ఆరోగ్యం పాలిట కొంగు బంగారం పోషకాహారం లోపం, సరైన ఎదుగుదల లేని 5 ఏళ్ల లోపు చిన్నారులని గుర్తించి, ప్రభుత్వం అందచేసే న్యూట్రిషన్ ఫుడ్‌కు అదనంగా బంగరు కొండ కిట్ అందచేసి 90 శాతం పైగా అనుకూల ఫలితాలు పొందడం జరిగింది. ఇందుకోసం అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల భాగస్వామ్యం ద్వారా తీసుకున్న చొరవ పట్ల జిల్లాలోని అన్ని వర్గాల నుంచి కలెక్టరు ప్రశంసలు అందుకున్నారు.-సార్వత్రిక ఎన్నికలు 2024ను సమర్థ నిర్వహణలోనూ మహిళా అధికారిగా ప్రత్యేక గుర్తింపు సాధారణ ఎన్నికల నిర్వహణలో జిల్లా ఎన్నికల అధికారిగా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ నిరంతరం అన్ని రాజకీయ పార్టీలతో గత ఏడాదిగా 2024 ఏప్రియల్ నుంచి ప్రతి బుధవారం సమావేశాలు ఏర్పాటు చేసి సమీక్ష నిర్వహిస్తూ తనదైన ముద్ర వేశారు. ఓటర్ల జాబితా రూపకల్పన దగ్గరి నుంచి ఈవీఎంలను తరలింపు, కౌంటింగ్, ఫలితాలు ప్రకటన, తదుపరి పోలింగ్ సామాగ్రిని సీల్ వేసి భద్రపరచడం వరకు ప్రతి దశలోనూ సమర్థవంతంగా పనిచేసి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ ప్రక్రియలో కొత్తగా ఓటరు నమోదుతో పాటు ఓటింగ్ శాతం పెంచేలా ఓటర్లను జాగృతం చేయడంలో వినూత్నంగా వ్యవహరించి కలెక్టర్ మాధవీలత యువ ఓటర్లు పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకునే చూడడంలో సఫలీకృతులయ్యారు.

## రోడ్ల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** అనపర్తి మండలం రామవరం గ్రామంలో అద్వానంగా తయారైన రామవరం – రాయవరం పంచాయతీరాజ్ రోడ్ ను పంచాయతీరాజ్ అధికారులతో పరిశీలించి, త్వరతగతిన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో అనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచి పోయిందని దానిని పునరుద్ధరించి, అభివృద్ధి వైపు నియోజకవర్గాన్ని నడిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. రహదారులు, తాగునీరు, సాగునీరు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వైయస్సార్ ప్రభుత్వంలో నిర్వీర్యం చేశారని ఏ గ్రామానికి వెళ్ళిన అన్ని సమస్యలు ఎదురవుతున్నాయన్నారు.తాను ఐదున్నర ఏళ్ల క్రితం రామదాసు పుంత రోడ్డును అభివృద్ధి పరచడానికి నిధులు తీసుకొచ్చానని నిర్మాణంలో ఉండగా ప్రభుత్వాలు మారిపోవడంతో కాంట్రాక్టర్ను బెదిరించి 10 శాతం కమీషన్ ఇస్తేనే ఆ వర్కు కొనసాగించాలని లేదంటే టెండర్ క్యాన్సిల్ చేస్తామంటూ బెదిరించి మరీ కాంట్రాక్టును రద్దు చేసిన ఘనత షాడో ఎమ్మెల్యే కి దక్కుతుందన్నారు.ఆ రోడ్డు దుస్థితిని చూసి ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి తాను జిల్లా కలెక్టర్ కలవడం జరిగిందని తాను దరఖాస్తు ఇచ్చిన కొన్ని గంటలలోనే కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.ఇదే విషయాన్ని మాజీ ఎమ్మెల్యే తన హయాంలో ఎందుకు చేయలేకపోయారు అర్థం కావడం లేదన్నారు. పాడైపోయిన ఆ రోడ్డు కోసం ఎవరైనా సూర్యనారాయణ రెడ్డి దగ్గరికి వెళితే అది మూలారెడ్డి కుటుంబానికి చెందిన రోడ్డు అంటూ ప్రచారం నిర్వహిస్తూ, దానిని పట్టించుకోకపోవడం వంటి విషయాలు వారి విజ్ఞతకే అద్దం పడుతుందన్నారు. అనపర్తి నియోజకవర్గంలో అత్యవసరంగా కొన్ని రహదారులను నిర్మించాల్సి ఉందని ప్రాధాన్యత క్రమంలో అన్ని రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అలాగే కాకినాడ – రాజమండ్రి మధ్య ఉన్న కెనాల్ రోడ్డును త్వరితగతిన మరమ్మతులు చేయాల్సిందిగా ఆయా శాఖ ఉన్నతాధికారులను, మంత్రిని కోరడం జరిగిందన్నారు. తాత్కాలిక చర్యలు అనంతరం కెనాల్ రోడ్డును పూర్తిస్థాయిలో పునరుద్ధరించడం కోసం కొన్ని ఆలోచనలు ఉన్నాయని వాటిని అమలు చేసి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. అనంతరం పంచాయతీరాజ్ డి.ఇ.తో కలిసి రామదాసు పుంత రోడ్డును పరిశీలించి వీలైనంత తొందరలో నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశించారు.

## జెసిఎల్ చర్చలలోపు సమస్య పరిష్కరించాలి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కార్మికులను తొలగించి 70 రోజులు పూర్తి అయిన తరువాత కూడా కార్మికులను విధుల్లోకి తీసుకోకుండా కాలయాపన చేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి డి. క్రాంతి కుమార్ విమర్శించారు. 26వ తేదీ జెసిఎల్ జాయింట్ మీటింగ్‌లో చర్చలలోపు విధిల్లోకి తీసుకోవాలన్నారు. రాక్ సిరామిక్స్ యాజమాన్యం కార్మికులను అక్రమంగా తొలగించిందని కాని విధుల్లోకి తీసుకోవడానికి మాత్రం కాలయాపన చేస్తూ కార్మికులపై వత్తిడి చేస్తుందని అన్నారు. కంపెనీ గేటు ముందు 14వ రోజు కార్మికులు బైఠాయించి ఆందోళన నిర్వహించారు. కార్మికులకు అక్రమంగా తొలగించారని, కానీ గేటు ముందు నిరసన కు అనుమతి అడగమని తెలియజేయడం దారుణమన్నారు. నిరసన తెలియజేసే హక్కు తమకు ఉందని, కంపెనీ నుండి అక్రమంగా ఎందుకు తొలగించారో దానికి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, గంగాధర్, సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లికార్జునరావు, గంగాధర్, క్రాంతి, మంగారావు,అర్జున్ రావు, మూర్తి, సత్యనారాయణ, చంద్రన్న, ప్రభు దాస్, రామచంద్రయ్య, రాజబాబు, సతీష్ కుమార్, శివ నారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాలు చెల్లించాలని ఆందోళన






రంపచోడవరం, మేజర్ న్యూస్ : ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్న కార్మికులకు 17 నెలల బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. రంపచోడవరం ఏజెన్సీ 11 మండలాల్లో ఉన్న ప్రకృతి వ్యవసాయంలో రైతులకు అధిక దిగుబడిని సాధించి పెట్టే విధంగా పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్మికులకు గత 17 నెలల నుండి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు రంపచోడవరం ఐటిడిఏ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు మట్ల వాణిశ్రీ, పల్లపు వెంకట్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతుకి వ్యవసాయంలో మెలుకువలు నేర్పుతున్న ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ న్యాచురల్ ఫామింగ్ లో పనిచేస్తున్న కార్మికులకు గత ప్రభుత్వం వేతనాలు చెల్లించకుండా వారికి అన్యాయం చేసిందని విమర్శించారు. 11 మండలాల్లో ప్రకృతి వ్యవసాయ కార్మికులు 280 మందికి 17 నెలలు వేతనాలు లేకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులకు అనేకమార్లు దరఖాస్తులు చేసుకున్న ఫలితం లేదని అన్నారు. దీనితో సిఐటియుని సంప్రదించి కార్మికులందరూ ఐక్యంగా తక్షణమే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రంపచోడవరం ఐటీడీఏ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు 15 నెలల వేతన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇక్కడే బైఠాయిస్తామని అధికారులకు తెలియజేయడంతో ఐటిడిఏ ఏపీవో ఐటిడిఏ పీ ఓతో ఫోన్లో మాట్లాడి 15 రోజుల్లో వేతనాలు పూర్తిగా చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శాంతి రాజు, ప్రకృతి వ్యవసాయ కార్మికులు రామస్వామి, రత్నరాజు, నందా భాయ్, మంగమ్మ, పద్మజ, ప్రసాద్, నాగరాజు, సీతయ్య, చిలకమ్మ, కృష్ణ, ఉమామహేశ్వరి, లక్ష్మీ ప్రసన్న, గణేష్, సురేష్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 8 అర్జీలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 8 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ జె.సీతా రామారావు తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆర్డీఓ ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో డివైఇఓ ఎన్.వెంకటేశ్వరరావు, డిఎల్‌పిఓ ఎం.బాలామణి, ఎబిసిడబ్లూఓ ఎనఎ.రాజేశ్వరి, ఎ.ఎస్.డబ్లూ.ఓ వాణి, ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, దయానందరాజు, నారాయణ, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకం ధ్వంసం



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** పాఠశాలల ఆధునీకరణలో భాగంగా గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేపట్టిన నాడు..నేడు పథకం శిలాఫల కాన్ని గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం పాక్షికంగా ధ్వంసం చేసారు.ఈ మేరకు మండలంలోని కె.పెదపూడి ఎమ్.పి.పి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంటా రజనీ ప్రియ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం సోమవారం ఉదయం తాను పాఠశాలకు యధా విధిగా హాజరయ్యానని సింగిల్ టీచర్ కావడం వల్ల అన్ని పనులు ముగించుకొన్న తర్వాత పాఠశాల గోడపై ఉన్న శిలాఫలకం పాక్షి కంగా ధ్వంసం కావదాన్ని గుర్తించి ఎం.ఈ.ఓ కు తెలియ జేశాన న్నారు, ఎంఈఓ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించడంతో స్థానిక పోలీసులకు పిర్యాదు చేశానని రజనీ ప్రియ తెలిపారు.


# పిఠాపురంలో... పారిశుద్ధ్య పనులు మెరుగుపరచాలి

**– పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టం ప్రజలకు ఓ వరం**
**– 18వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అన్నపూర్ణ**




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** చంద్రబాబు సర్కారు నూతనంగా ఏర్పాటుచేసిన పి జి ఆర్ ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టం) ప్రజలకు ఓ వరమని పిఠాపురం పట్టణం 18 వ వార్డు కౌన్సిలర్ పి. అన్నపూర్ణ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక పోర్టల్ ద్వారా ఆమె పట్టణంలో ప్రజలకు సురక్షిత తాగునీరు అందజేయాలని, పారిశుద్ధ్యం పనులు మెరుగుపరచాలని పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అన్నపూర్ణ మాట్లాడుతూ పిఠాపురం పట్టణంలో సుదీర్ఘకాలంగా శానిటేషన్ పనులు సక్రమంగా జరగడం లేదన్నారు. తాము కౌన్సిల్లో పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కారం కా లే దన్నారు. ప్రతిసారి పారిశుద్ధ్య సిబ్బంది లేరనే సాకు చెప్పుకుంటూ కాలం గడిపారన్నారు.తాను ప్రాతినిధ్యం వహిస్తున్న 18వ వార్డు, తిమ్మరాజు వారి వీధిలో పారిశుద్ధ్యం అద్వానంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా శ్రీపాద శ్రీ వల్లభ ఆలయం నుండి కుంతీమాదవ స్వామి ఆలయం మీదుగా పాదగయకు వెళ్లే ప్రధాన మార్గంలో చెత్త ఎక్కడికక్కడ రోడ్లపైనే దర్శనమిస్తుందన్నారు. దీనివలన ఇక్కడ ప్రాంతం వాసులతోపాటు, మహారాష్ట్ర నుండి దేవాలయాలను దర్శించుకోవడానికి తిమ్మరాజు వారి వీధి గుండా రాకపోకలు సాగించి భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అన్నపూర్ణ తెలిపారు. తిమ్మరాజు వారి వీధిలో ప్రతిరోజు శానిటేషన్ పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా కోరుతున్నామని కమిషనర్ కు తెలిపారు. పట్టణంలో చాలా ప్రాంతాల్లో తాగునీరు సురక్షితంగా రావడం లేదని , పైపులైన్లు పాడవడం వలన కొన్నిచోట్ల బురద నీరు మంచినీటికుళాయిలు గుండా వస్తుందన్నారు. దీనిపై తాము గతంలోనే అధికారులకు చెప్పినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఇదే సమయంలో పైపులైన్లు బాగు చేయడానికి మాత్రం మున్సిపాలిటీ నుండి లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, ఆ నిధులు ఎక్కడికి పోతున్నాయో తెలియడం లేదన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సమీపిస్తున్నందున డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మంచినీటి సరఫరా విషయంలో ఖచ్చితమైన ప్రమాణాలు పాటించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆమె కోరారు. గత వైసిపి ప్రభుత్వం స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, కనీసం వార్డుల్లో ప్రజల సమస్యలు పరిష్కరించే అవకాశం స్థానిక ప్రజాప్రతినిధులకు లేకుండా చేసిందని అన్నపూర్ణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రస్తుతం మంచి రోజులు వచ్చాయన్నారు. చంద్రబాబు ప్రజా పాలన విషయంలో పాలకులకు, అధికారులకు ప్రజలకు మధ్య సమన్వయం చేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తారని, తద్వారా ప్రజా సమస్యలు నేరుగా పరిష్కారం జరిగే అవకాశం ఉంటుందన్నారు. అందులో భాగంగానే మొదటగా పిజిఆర్ఎస్ సిస్టంను అందుబాటులోకి తెచ్చారన్నారు.

## త్రాగు నీరు చెరువులో చేపల వేటపై కౌన్సిలర్లు ఆగ్రహం పరిశీలన






**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణ ప్రజలకు త్రాగు నీరు అందించే ఉండూరు రోడ్డులో గల ఎస్‌ఎఫ్సీఎల్ చెరువులో చేపల వేట కొనసాగడంపై వైసీపీ కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం పలువురు వైసీపీ.కౌన్సిలర్లు మంచి నీటి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులో చేపల వేట చేపట్టడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో పెద్ద ఎత్తున అతిసార వ్యాధులు ప్రభలుతుంటే చెరువులో నీరు కలుషితం అయ్యేలా చేపలు పట్టడం ఏమిటి అని మున్సిపల్.కమిషనర్ ను నిలదీశారు. దీంతో చెరువు పబ్లిక్ హెల్త్ ఆధ్వర్యంలో ఉందని కమి షనర్ చెప్పడంతో కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఏమైనా అయితే ఎవరు భాద్యులు అని వారు ప్రశ్నించారు. అలాగే చెరువులో చేపలు పట్టడమే కాకుండా చెరువు గట్టుపై వాటిని కట్ చేసి విక్రయించడంతో నీరు మరింత కలుషితం అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజస్. మాట్లాడుతూ జిల్లాలో డయేరియా కేసులు పెరుగుతున్న నేపథ్య ంలో చెరువులో చేపల వేట నిషేధించాలని అన్నారు..ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడవద్దని మోజస్ అధికారులకు సూచిం చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ,పాగా సురేష్ కుమార్, సేపేని సురేష్,కరణం రాజ్ కుమార్, వైసీపీ.నాయకులు గంగిరెడ్డి కృష్ణమూర్తి,కరణం భాను, చిట్టిమాని శ్రీను,రెడ్డి వాసు,వారా సుధాకర్,కాళ్ళ లక్ష్మీనారాయణ, పాలికి చంటి బాబు తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే చినరాజప్పను మర్యాదపూర్వకంగా కలిసిన లూథరన్‌హైస్కూల్ అధ్యాపక బృందం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకా యల చినరాజప్పను సోమవారం మున్సిపల్ మాజీ ఛైర్మన్ మరియు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు స్వగృహంలో పెద్దాపురం లూథరన్‌హైస్కూల్ అధ్యాపక బృందం కరస్పాండెంట్ జి.నళిని ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసు కుని, దుశ్శాలువతో రాజప్పను సన్మానించారు. దీనిలో భాగంగా కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు మరియు పెద్దాపురం నియోజ కవర్గ జనసేన ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి (బాబు)ను కూడా మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు రంధి సత్యనారాయణ, లూథరన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్.ఫిలిప్‌రాజు,వి.టి.వి.ఆచార్యులు, పి.రవి సుదర్శన్, సిహెచ్.విక్టర్‌బాబు, వి.శ్యామ్ సుందర్‌లాల్ రాము,కృపామణి,తలారి శ్యామ్, టి.అరుణ, అమూల్య, జాన్‌విల్సన్, తదితరులు ఉన్నారు.

## కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాసు ప్రమాణ స్వీకార సంబరాలు





గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాసు ప్రమాణ స్వీకార విజయోత్సవాలు సందర్భంగా సోమవారం గొల్లప్రోలు మండలం చేబ్రోలు జనసేన పార్టీ కార్యాలయంలో జ్యోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసైనికులు నిర్వహించిన విజయోత్సవంలో భాగంగా జన సైనికులు, పార్టీ అభిమానులు భారీ కేక్ కట్ చేసి పిఠాపురం శాసనసభ్యులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కాకినాడ పార్లమెంటు సభ్యునిగా తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ కు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, జన సైనికులు శుభాకాంక్షలు తెలుపుతూ అంబరాన్నంటే విధంగా సంబరాలు చేబ్రోలు జనసేన పార్టీ కార్యాలయంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకుడు జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ మంచివాడు, ఒక రైతు కుటుంబం నుండి అందరికీ అందుబాటులో ఉండే ఒక వ్యాపారవేతగా పరిచయమైన తంగెళ్ల ఉదయ శ్రీనివాసు కాకినాడ పార్లమెంటు సభ్యునిగా ఘన విజయం సాధించడం పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు, యువతకు శుభ పరిణామం అన్నారు. ఆయన కాకినాడ ఎంపీగా కాకినాడ తీర ప్రాంతం అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలు తీసుకుని రావడం జరుగుతుందని జ్యోతుల శ్రీనివాస్ పేర్కొన్నారు. తంగేళ్ల ఉదయ శ్రీనివాసు రాజకీయాల్లోకి ప్రవేశించక మునిపే ఎంతోమంది యువతకు ఉపాధి కల్పించారని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ అభిమానులు, జనసైనికులు ఓరిగంటి పెద్ద కాపు, అల్లం దొరబాబు, సేదులూరి త్రిమూర్తులు, దూళి సీతయ్య, సూరిశెట్టి జయకృష్ణ, ఎలుగుబంటి దొరబాబు, ఎర్రంశెట్టి శివ, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.